E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 06-07-2025 (వారం) ఆదివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com

వాణిజ్య కేంద్రాల్లో రోజుకు 10 గంటల పనికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి » 3లో

# లైంగిక దాడుల బాధితులకు భరోసా కల్పించాలి



రక్షణ కల్పించడం ద్వారా వారి బాల్యాన్ని తిరిగివ్వాలి

'వాయిస్ ఫర్ వాయిస్ లెస్' చర్చా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

న్యాయం అందించడమంటే.. నిందితులకు శిక్షలతో సరిపెట్టడం కాదని వ్యాఖ్య

పిల్లలు, మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడి

ఈ కబురు, హైదరాబాద్: లైంగిక దాడుల ఘటనల్లో న్యాయం అందించడమంటే కేవలం నిందితులకు శిక్షలు విధించడంతో సరిపెట్టడం కాదని.. బాధితులకు భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాధితులకు అవసరమైన రక్షణ, సమాజంలో గౌరవం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం ద్వారా వారికి బాల్యాన్ని తిరిగివ్వాలన్నారు. 'వాయిస్ ఫర్ వాయిస్ లెస్ పిల్లల హక్కులు, లైంగిక వేధింపుల నుంచి రక్షణ' అనే అంశంపై శనివారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్ హెచ్ ఆర్‌డీఐ)లో మహిళా భద్రతా విభాగం, మహిళా శిశుసంక్షేమశాఖ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, యునిసెఫ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల చర్చా కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సీఎం మాట్లాడారు. "పిల్లలు, మహిళల రక్షణకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. బాలికల సంరక్షణ కోసం భరోసా ప్రాజెక్టును ప్రారంభించి... రాష్ట్రవ్యాప్తంగా 29 కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సాయంతో పాటు న్యాయపరమైన, చట్టపరమైన, వైద్య సాయం, కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నాం. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రం తెలంగాణే. కేసుల సత్వర పరిష్కారంతోపాటు పిల్లలకు సంపూర్ణ రక్షణ కల్పించి, వారిలో విశ్వాసం నింపి.. వారి అభ్యున్నతికి చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం. పోక్సో, జువైనల్ చట్టాలు ప్రగతిశీల సాధనాలుగా ఉన్నా... ఆచరణలో సమస్యలున్నాయి. బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణ కల్పిస్తూ సహాయకారిగా ఆ చట్టాలు ఉండాలి.

తరువాయి 2లో

# అర్జెంటీనా అధ్యక్షుడితో ప్రధాని మోడీ డిలిగేషన్ స్థాయి చర్చలు

ఈ కబురు: ఐదు దేశాల పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. శనివారం నాడు అర్జెంటీనా చేరుకున్నారు. ఆయనకు ఆ దేశాధ్యక్షుడు జావియర్ మిలీ ఘనస్వాగతం పలికారు. బ్యూనస్ ఎయిర్స్‌లోని శాన్ మార్టిన్ స్మారకం వద్ద నివాళులర్పించిన ప్రధాని మోడీకి అర్జెంటీనా ప్రెసిడెంట్ భవనం కాసా రొసాడాలో కూడా అద్భుతమైన స్వాగతం లభించింది. అనంతరం డిలిగేషన్ స్థాయి చర్చల్లో మోడీ, జావియర్ మిలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్జెంటీనా అధ్యక్షుడితో అద్భుతమైన సమావేశం జరిగిందని, ఆయనతో రక్షణ, వ్యవసాయం, వాణిజ్యం, భద్రత వంటి ఎన్నో అంశాల్లో సహకారం గురించి చర్చించానని ప్రధాని మోడీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

తరువాయి 2లో



# 600 రోజులు అవుతున్నా హామీల అమలేదీ?

100 అసెంబ్లీ సీట్లు గెలిచేది భాజపానే

వచ్చే ఎన్నికల్లో 15 లోక్‌సభ స్థానాలూ మావే

రామచందర్‌రావు ధీమా

భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ


హామీలు అమలు చేయాలని ముఖ్యమంత్రికి లేఖ




ఈ కబురు,హైదరాబాద్: ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలను నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేసి తీరుతామని చెప్పి.. 600 రోజులైనా (దాదాపు 20 నెలలు) అమలు చేయలేదని విమర్శించారు. 6 గ్యారంటీల్లో భాగంగా 63 అనుబంధ హామీలను ప్రకటిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో ఊరూరా కరపత్రాలు పంచారని ఎద్దేవా చేశారు. అన్ని వార్తా పత్రికల్లో మొదటి పేజీల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఏ ఒక్క గ్యారంటీని పూర్తిగా అమలు చేయలేదన్నారు. తమను మోసం చేశారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని రామచందర్‌రావు లేఖలో పేర్కొన్నారు. 'కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ఏవీ అమలు చేయలేదు. ఈ ప్రభుత్వంపై భాజపా ధర్మయుద్ధం చేస్తుంది.

తరువాయి 2లో

మళ్లీ దంచేసిన భారత బ్యాటర్లు.. ఇంగ్లాండ్ లక్ష్యం 608 » 6లో



'గుడ్ వైఫ్'.. ఆ సిరీస్‌కు జిరాక్స్ కాపీ కాదు: ప్రియమణి » 5లో



ఎంతో హెచ్చరించా.. వినలేదు.. చివరకు.. » 4లో



# స్టాంప్ డ్యూటీలో మహిళలకు రాయితీ!

» 2లో



# రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా



వ్యవసాయంపై ఎక్కడైనా చర్చించేందుకు సిద్ధం

72 గంటల్లోపు స్పందించకపోతే 8న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సిద్ధంగా ఉంటాం: కేటీఆర్

ఈ కబురు, హైదరాబాద్: వ్యవసాయానికి ఎవరేం చేశారో చర్చిద్దామంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను భారత రాష్ట్ర సమితి తరఫున తాను స్వీకరిస్తున్నానని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్చకు సిద్ధం కావడానికి ఆయనకు 72 గంటల సమయం ఇస్తున్నామన్నారు. కొండారెడ్డిపల్లి, కొడంగల్, చింతమడక, గజ్వేల్‌లలో ఎక్కడైనా సరేనని, స్థలం చెబితే వచ్చి చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. అసెంబ్లీలోనైనా, అంబేడ్కర్ విగ్రహం వద్దనైనా సరే చర్చిస్తామన్నారు. 72 గంటల్లోపు స్పందించకపోతే ఈ నెల 8న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తాము సిద్ధంగా ఉంటామని, సీఎంకు కూడా కుర్చీ వేసి ఉంచుతామని చెప్పారు. మీడియా సమక్షంలో చర్చిద్దామని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం పార్టీ సీనియర్ నేతలతో కలిసి కేటీఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను నంబర్ 1గా తీర్చిదిద్దింది ఎవరో ప్రజలకు తెలుసు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కేసీఆర్ ఉద్యమాలు చేశారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి నీళ్లను ఏపీకి, నిధులను దిల్లీకి, నియామకాలను తమ అనుయాయులకు పంచిపెడుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే కాలిపోయిన మోటార్లు, పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, ఎరువుల కోసం బారులు తీరడమేనా? మార్కెట్‌కు ధాన్యం వస్తే బోనస్ ఇవ్వాల్సి వస్తుందని రాకుండా చూస్తున్నారు. రైతు బీమా ఇవ్వడం లేదు. రైతుభరోసాలో రూ.39 వేల కోట్లను ప్రభుత్వం ఎగ్గొట్టింది.

తరువాయి 2లో



ట్రంప్ వద్ద మోడీ తలవంచుతాడు: రాహుల్ గాంధీ

» 3లో




దేశంలోనే తొలి కోఆపరేటివ్ యూనివర్సిటీ.. శంకుస్థాపన చేసిన అమిత్ షా

» 3లో

## ఆయన ప్రజలను చంపుతూనే ఉంటారు
# పుతిన్ తీరుపై ట్రంప్ అసహనం



ఈ కబురు: ఉక్రెయిన్‌పై రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నానాతంటాలు పడుతున్నారు. ఆ దిశగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అసహనం వ్యక్తంచేస్తోన్న ఆయన.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై పరుష వ్యాఖ్యలు చేశారు. అలాగే మాస్కోపై మరిన్ని ఆంక్షలు ఉండొచ్చని బెదిరింపులకు పాల్పడ్డారు. "ఆయన (పుతిన్) అంతే. మనుషులను చంపుతూనే ఉండాలని కోరుకుంటున్నారు. అది ఏమాత్రం మంచిదికాదు" అని మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు .అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10 గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అశాలపై పుతిన్-ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆ తర్వాత అంగీకరించారు. ఈ విషయంపై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే.. "మేము ఈ రోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్‌లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు" అని ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు.

తరువాయి 3లో



ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వడమే లక్ష్యం: భట్టి విక్రమార్క

» 2లో

మొదటి పేజీ తరువాయి

# లైంగిక దాడుల బాధితులకు భరోసా కల్పించాలి



ఈ కబురు, హైదరాబాద్: లైంగిక దాడుల ఘటనల్లో న్యాయం అందించడమంటే కేవలం నిందితులకు శిక్షలు విధించడంతో సరిపెట్టడం కాదని.. బాధితులకు భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాధితులకు అవసరమైన రక్షణ, సమాజంలో గౌరవం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం ద్వారా వారికి బాల్యాన్ని తిరిగివ్వాలన్నారు. 'వాయిస్ ఫర్ వాయిస్ లెస్ పిల్లల హక్కులు, లైంగిక వేధింపుల నుంచి రక్షణ' అనే అంశంపై శనివారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీఐ)లో మహిళా భద్రతా విభాగం, మహిళా శిశుసంక్షేమశాఖ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, యునిసెఫ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల చర్చా కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సీఎం మాట్లాడారు. ''పిల్లలు, మహిళల రక్షణకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. బాలికల సంరక్షణ కోసం భరోసా ప్రాజెక్టును ప్రారంభించి... రాష్ట్రవ్యాప్తంగా 29 కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సాయంతోపాటు న్యాయపరమైన, చట్టపరమైన, వైద్య సాయం, కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నాం. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రం తెలంగాణే. కేసుల సత్వర పరిష్కారంతోపాటు పిల్లలకు సంపూర్ణ రక్షణ కల్పించి, వారిలో విశ్వాసం నింపి.. వారి అభ్యున్నతికి చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం. పోక్సో, జువైనల్ చట్టాలు ప్రగతిశీల సాధనాలుగా ఉన్నా... ఆచరణలో సమస్యలున్నాయి. బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణ కల్పిస్తూ సహాయకారిగా ఆ చట్టాలు ఉండాలి. బాలల నీలి చిత్రాలు, సామాజిక మాధ్యమాల ద్వారా పిల్లలపై దురాగతాలకు పాల్పడే నిందితుల పట్ల కనికరం లేకుండా కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేవలం కోర్టుల్లోనే న్యాయం చేకూర్చడం కాదు.. పోలీసు స్టేషన్లు, బాలల సంక్షేమ కేంద్రాల్లో పిల్లలకు న్యాయంతో పాటు రక్షణ కల్పించాలి. ఇందులో న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, బాలల సంక్షేమ కమిటీలు తదితరులు భాగస్వాములు కావాలి. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుదాం'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

మొదటి పేజీ తరువాయి

# స్టాంప్ డ్యూటీలో మహిళలకు రాయితీ!



**పాత అపార్ట్‌మెంట్లకు సైతం.. భూముల ధరల సవరణకు కార్యాచరణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఈ కబురు, హైదరాబాద్: స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లకు సంబంధించి మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించాలని యోచిస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని, దీనిలో భాగంగానే స్టాంప్ డ్యూటీ తగ్గించాలనే ప్రతిపాదన సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2021లో భారతీయ స్టాంపుల చట్టంలో నాలుగు సెక్షన్లు, 26 ఆర్టికల్స్‌పై శాసనసభలో సవరణ బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపగా పలు అభ్యంతరాలు వ్యక్తం చేసింది. వాటిపై వివరణలు పంపినా 2023లో ఆ బిల్లును తిరిగి రాష్ట్రానికి పంపింది. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ల చట్టంలో చేయాల్సిన సవరణలపై సచివాలయంలో శనివారం సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూశాఖ కార్యదర్శి డీఎస్ లోకేశ్‌కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి తిరుపతి, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, సీఎంవో ఓఎస్డీ వేముల శ్రీనివాస్‌తో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలి. వచ్చే శాసనసభ సమావేశాల్లో దీన్ని ప్రవేశపెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. రాష్ట్రంలో శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ చేపట్టాలి. మధ్య తరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా సవరించాలి. దీనికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. రాష్ట్రంలో కొత్త, పాత అపార్ట్‌మెంట్లకు స్టాంప్ డ్యూటీ ఒకే విధంగా ఉంది. పాత వాటి రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకుని స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నాం. మహిళలు, పాత అపార్ట్‌మెంట్ల స్టాంప్ డ్యూటీ తగ్గింపు అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటాం' అని మంత్రి పేర్కొన్నారు.

**జీపీవోల రాతపరీక్షకు వీఆర్వో, వీఆర్ఏలకు మరో అవకాశం**

గ్రామ పాలన అధికారుల(జీపీవో) ఎంపికకు పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు మరో అవకాశం కల్పించనున్నట్లు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. శనివారం సచివాలయంలో రెవెన్యూ సంఘాలతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతంకుమార్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ తదితర సంఘాల నాయకులు హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ఇటీవల నిర్వహించిన పరీక్షతో 3,454 మంది జీపీవోలుగా అర్హత సాధించారు. రెవెన్యూ సంఘాల విజ్ఞప్తి మేరకు వీఆర్ఏ, వీఆర్వోలకు మరో అవకాశం కల్పించి అర్హత పరీక్ష నిర్వహించాలని నిర్ణయించాం. అవసరమైతే వీఆర్ఏల నుంచి జూనియర్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరించిన వారిని జీపీవో పోస్టుల వైపు మళ్లించడాన్ని పరిశీలిస్తాం' అని పేర్కొన్నారు.. శాఖలో పదోన్నతులు, ఇతర అంశాలపై సంఘాల నాయకులు మంత్రికి వినతిపత్రాలు అందజేశారు.

# 600 రోజులు అవుతున్నా హామీల అమలేదీ?



ఈ కబురు,హైదరాబాద్: ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలను నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేసి తీరుతామని చెప్పి.. 600 రోజులైనా (దాదాపు 20 నెలలు) అమలు చేయలేదని విమర్శించారు. 6 గ్యారంటీల్లో భాగంగా 63 అనుబంధ హామీలను ప్రకటిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో ఊరూరా కరపత్రాలు పంచారని ఎద్దేవా చేశారు. అన్ని వార్తా పత్రికల్లో మొదటి పేజీల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఏ ఒక్క గ్యారంటీని పూర్తిగా అమలు చేయలేదన్నారు. తమను మోసం చేశారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని రామచందర్‌రావు లేఖలో పేర్కొన్నారు. 'కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ఏవీ అమలు చేయలేదు. ఈ ప్రభుత్వంపై భాజపా ధర్మయుద్ధం చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయం. నాయకులు, కార్యకర్తల సహకారంతో రాష్ట్రంలో భాజపాను అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తా' అని ఆ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. శనివారం ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు, పార్టీ ముఖ్య నేతలు హాజరై అభినందించారు. అంతకుముందు ఉదయం పార్టీ నేతలు, కుటుంబ సభ్యులతో కలిసి చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని సందర్శించిన రామచందర్‌రావు.. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అక్కడి నుంచి ఊరేగింపుగా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకోగా కార్యకర్తలు, నేతలు ఘన స్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ''వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 ఎమ్మెల్యే, 15 ఎంపీ సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం జరిగిన సభలో చెప్పారు. బహుశా ఆ నాయకులు నాలుక జారి మాట్లాడినట్లున్నారు. 100 ఎమ్మెల్యే, 15 ఎంపీ సీట్లు గెలిచేది భాజపానే. మోదీ ప్రభుత్వం తెలంగాణకు 12 లక్షల టన్నుల యూరియా సరఫరా చేసింది. అదనంగా 2 లక్షల టన్నులు మంజూరు చేసింది. అయినా యూరియా లేదంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది. ఎమర్జెన్సీ అనంతరం కాంగ్రెస్ పార్టీ మతపరమైన రాజకీయాలతో రాజ్యాంగంలో సెక్యులరిజం, సోషలిజం వంటి పదాలను చేర్చింది'' అని రామచందర్‌రావు ఆరోపించారు. ఎంపీ ఈటల రాజేందర్ కొత్త అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

600 రోజులు అవుతున్నా హామీల అమలేదీ?

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ''కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు పట్టం కట్టారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పారు. 600 రోజులు అవుతున్నా అమలు కావడం లేదు. 6 గ్యారంటీల్లో 63 అనుబంధ హామీలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతకాలతో ఊరూరా పంచారు. సోనియా, రాహుల్‌గాంధీ సంతకాలతో వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. ఏ ఒక్క గ్యారంటీ పూర్తిగా అమలు కానందున తమను కాంగ్రెస్ మోసం చేసిందని ప్రజలు భావిస్తున్నారు'' అని రామచందర్‌రావు లేఖలో పేర్కొన్నారు. వెంటనే వాటిని అమలు చేయాలని సీఎంను కోరారు.

మొదటి పేజీ తరువాయి

## ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్లు

ఈ కబురు,హైదరాబాద్: అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ''ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలి'' అని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు 5 వేల ఈవీ ఆటోలు ఇచ్చే యోచన: మంత్రి పొన్నంమహిళలకు 5 వేల ఈవీ ఆటోలు ఇచ్చే యోచన ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దీంతో హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గుతుందని చెప్పారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు చాలా కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను మహిళా సంఘాలు ప్రచారం చేయాలని చెప్పారు

మొదటి పేజీ తరువాయి

## వాణిజ్య కేంద్రాల్లో రోజుకు 10 గంటల పనికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి

**ఈ కబురు,హైదరాబాద్: వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది**

# రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా



ఈ కబురు, హైదరాబాద్: వ్యవసాయానికి ఎవరేం చేశారో చర్చిద్దామంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను భారత రాష్ట్ర సమితి తరఫున తాను స్వీకరిస్తున్నానని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్చకు సిద్ధం కావడానికి ఆయనకు 72 గంటల సమయం ఇస్తున్నామన్నారు. కొండారెడ్డిపల్లి, కొడంగల్, చింతమడక, గజ్వేల్‌లలో ఎక్కడైనా సరేనని, స్థలం చెబితే వచ్చి చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. అసెంబ్లీలోనైనా, అంబేడ్కర్ విగ్రహం వద్దనైనా సరే చర్చిస్తామన్నారు. 72 గంటల్లోపు స్పందించకపోతే ఈ నెల 8న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తాము సిద్ధంగా ఉంటామని, సీఎంకు కూడా కుర్చీ వేసి ఉంచుతామని చెప్పారు. మీడియా సమక్షంలో చర్చిద్దామని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం పార్టీ సీనియర్ నేతలతో కలిసి కేటీఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను నంబర్ 1గా తీర్చిదిద్దింది ఎవరో ప్రజలకు తెలుసు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కేసీఆర్ ఉద్యమాలు చేశారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి నీళ్లను ఏపీకి, నిధులను దిల్లీకి, నియామకాలను తమ అనుయాయులకు పంచిపెడుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే కాలిపోయిన మోటార్లు, పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, ఎరువుల కోసం బారులు తీరడమేనా? మార్కెట్‌కు ధాన్యం వస్తే బోనస్ ఇవ్వాల్సి వస్తుందని రాకుండా చూస్తున్నారు. రైతు బీమా ఇవ్వడం లేదు. రైతుభరోసాలో రూ.39 వేల కోట్లను ప్రభుత్వం ఎగ్గొట్టింది. 22 లక్షల మంది కౌలు రైతులకు రైతుభరోసా ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చిన మాట నిజం కాదా? వరంగల్ డిక్లరేషన్‌లోని హామీ ఒక్కటైనా అమలైందా? ఏపీకి కృష్ణా, గోదావరి నీళ్లను తరలించడానికి హారతులు పట్టింది మీ పార్టీ నేతలు కాదా? చంద్రబాబు కోసం బనకచర్ల ద్వారా రైతుల గొంతు కోసే ప్రయత్నం జరుగుతోంది. పాలమూరును దత్తత పేరుతో దగా చేసింది ఎవరో ప్రజలకు తెలియదా?

అసలు కోవర్టు రేవంత్‌రెడ్డి

తెలంగాణ కాంగ్రెస్‌లో చంద్రబాబుకు కోవర్టులు ఉన్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన ప్రకటనను అభినందిస్తున్నా. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న అసలు కోవర్టు రేవంత్‌రెడ్డి. ఇందులో అనుమానం అవసరం లేదు. నీళ్లు ఆంధ్రకు, నిధులను దిల్లీకి పంపే కోవర్టు పాలన సాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోని జడ్పీటీసీ స్థానం కూడా కాంగ్రెస్ గెలవదు'' అని కేటీఆర్ అన్నారు.

**శాసనసభ వేదికగా చర్చకు సిద్ధం: పొన్నం**

బనకచర్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి శాసనసభ వేదికగా చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీసీ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం ప్రజాభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన శాసనసభ్యుడు చర్చ జరపాల్సింది శాసనసభలో అయినా... ప్రెస్‌క్లబ్‌లో చర్చిద్దామని కేటీఆర్ సవాలు చేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కేటీఆర్‌కు నిజంగా చర్చపై చిత్తశుద్ధి ఉంటే శాసనసభ సమావేశం ఏర్పాటుకు విపక్ష నేత కేసీఆర్‌తో స్పీకర్‌కు లేఖ రాయించాలన్నారు. 'బనకచర్ల పాపం మీదే. గోదావరి నికర జలాలు, వరద జలాలు మా హక్కు. వాటిని కాపాడే బాధ్యత మాది' అని పొన్నం చెప్పారు.

సీఎం సవాల్ కేటీఆర్‌కు అర్థం కానట్లుంది: సీతక్క

రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్ కేటీఆర్‌కు అర్థం కానట్లుందని ఏం మాట్లాడుతున్నారో.. ఆయనకే తెలియడం లేదని మంత్రి సీతక్క అన్నారు. కేసీఆర్ చర్చకు రావాలని సీఎం కోరితే కేటీఆర్ ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ''సీఎం శాసనసభలో చర్చిద్దాం అంటే కేటీఆర్.. ప్రెస్‌క్లబ్‌కు రావాలంటున్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్‌లో చర్చించడానికి కాదు. కేటీఆర్‌కు గుర్తింపు సమస్య ఏర్పడింది. సొంత చెల్లే నాయకునిగా గుర్తించడం లేదు'' అని విమర్శించారు.

కేసీఆర్‌ను చర్చకు రమ్మంటే కేటీఆర్ ఎందుకు స్పందిస్తున్నారు?: జగ్గారెడ్డి

సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెడదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను ఆహ్వానిస్తే... వారి మధ్యలో కేటీఆర్ ఎందుకు మాట్లాడుతున్నారని పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డితో సవాల్ చేయాలంటే కేసీఆర్‌ను ప్రతిపక్ష హోదా నుంచి దింపి.. ఆ పదవిని కేటీఆర్ తెచ్చుకొని మాట్లాడాలని సూచించారు. గతంలో అనేక సందర్భాల్లో సవాళ్లు చేసి ముఖం చాటేసిన కేటీఆర్‌కు రేవంత్‌రెడ్డిని సవాల్ చేసే అర్హత లేదని చామల విమర్శించారు.



## అర్జెంటీనా అధ్యక్షుడితో ప్రధాని మోడీ డిలిగేషన్ స్థాయి చర్చలు

ఈ కబురు: ఐదు దేశాల పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. శనివారం నాడు అర్జెంటీనా చేరుకున్నారు. ఆయనకు ఆ దేశాధ్యక్షుడు జావియర్ మిలీ ఘనస్వాగతం పలికారు. బ్యూనస్ ఎయిర్స్‌లోని శాన్ మార్టిన్ స్మారకం వద్ద నివాళులర్పించిన ప్రధాని మోడీకి అర్జెంటీనా ప్రెసిడెంట్ భవనం కాసా రొసాడాలో కూడా అద్భుతమైన స్వాగతం లభించింది. అనంతరం డిలిగేషన్ స్థాయి చర్చల్లో మోడీ, జావియర్ మిలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్జెంటీనా అధ్యక్షుడితో అద్భుతమైన సమావేశం జరిగిందని, ఆయనతో రక్షణ, వ్యవసాయం, వాణిజ్యం, భద్రత వంటి ఎన్నో అంశాల్లో సహకారం గురించి చర్చించానని ప్రధాని మోడీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. వాణిజ్యం, ఇతర అంశాల్లో ద్వైపాక్షిక బంధాలను బలోపేతం చేసేందుకు ఇరుదేశాలు అంగీకరించాయని విదేశాంగ శాఖ సెక్రటరీ పెరియసామి కుమరన్ తెలిపారు. భారత్, మెర్కాసర్ కూటమి మధ్య ఉన్న వాణిజ్య ఒప్పందాన్ని మరింత విస్తృతం చేయాలని మోడీ కోరినట్లు కుమరన్ చెప్పారు. 'ముఖ్యంగా రక్షణ రంగంలో సహకారాన్ని మరింత పెంచుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. వ్యవసాయంపై కూడా ఫోకస్ పెట్టిన ఇరువురు నేతలు ఈ రంగంలో జాయింట్ వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేయాలని తమతమ బృందాలను నిర్దేశించారు. అలాగే భారతీయ మెడిసిన్స్‌కు అర్జెంటీనాలో మార్కెట్ యాక్సెస్‌ను సులభతరం చేయాలని మోడీ కోరారు. అదే విధంగా భారత్ నిర్దేశించుకున్న క్లీన్ ఎనర్జీ గోల్స్‌లో అర్జెంటీనా పాత్ర చాలా ముఖ్యమని ప్రధాని చెప్పారు. స్పేస్ రంగంలో కూడా మరింతగా సహకరించుకోవాలని సూచించారు' అని కుమరన్ వివరించారు. ఇక్కడి నుంచి బ్రిక్స్ సమావేశం కోసం బ్రెజిల్‌కు మోడీ ప్రయాణం అవుతారు.



# ధర్మాన్ని వీడొద్దని లోకానికి చాటిన మహా గురువు

## జగన్నాథుడు : గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



రవికుమార్ యాదవ్ తో కలిసి రథయాత్రలో పాల్గొన్న గంగాధర్ రెడ్డి



రవికుమార్ యాదవ్ తో కలిసి రథయాత్రలో పాల్గొన్న గంగాధర్ రెడ్డి

### ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా జగన్నాథ రథయాత్ర

ఈకబురు, శేరిలింగంపల్లి : ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని మాత్రం వీడొద్దని లోకానికి చాటిన మహా గురువు జగన్నాథుడని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ తో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. రథయాత్రకు భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు చేసిన జై జగన్నాథ్, హరేకృష్ణ , హరేరామ్ నినాదాలు స్థానికంగా మారుమ్రోగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గీతా సారాంశాన్ని ప్రజలకు తెలియజేస్తూ సన్మార్గాన్ని చూపిన గురువు జగన్నాథుడని అన్నారు. కృష్ణ చైతన్య తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బృందావనం శ్రీల ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇస్కాన్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథయాత్రలను నిర్వహిస్తున్నారని, సామాన్య ప్రజలకు భగవంతుడికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తోందని అన్నారు. పరమాత్ముడి సేవ అంటే ప్రజా సేవే అని, ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ జగన్నాథుని ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు ,భక్తులు, మహిళలు, చిన్నారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాజధానికి మలివిడతలో 34,964 ఎకరాల భూసమీకరణ



ఈ కబురు:రాజధాని అమరావతి నిర్మాణానికి మలివిడతలో 13 గ్రామాల పరిధిలో 34,964 ఎకరాల భూసమీకరణకు ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శనివారం జరిగిన సీఆర్‌డీఏ 50వ సమావేశంలో ఆమోదం తెలిపారు. దీనిలో పట్టాభూమి 26,369.5 ఎకరాలు, ప్రభుత్వభూమి 5,207.42 ఎకరాలు ఉంది. మిగతావి ఎసైన్డ్, ఇతర కేటగిరీల భూములు. ఈ భూముల సమీకరణకు 16 ప్రత్యేక యూనిట్లు ఏర్పాటు చేయబోతున్నారు. 16 మంది డిప్యూటీ కలెక్టర్లు, 16 మంది తహసీల్దార్లు సహా పలువురు అధికారుల్ని నియమిస్తారు. 5వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం, 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడానగరం, 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ప్రభుత్వం ఈ భూముల్ని సమీకరించనుంది. ఇప్పటికే గ్రామ సభలు నిర్వహించగా, భూములిచ్చేందుకు రైతులు అంగీకారం తెలిపారు, రాజధాని అమరావతిలో 33 వేల ఎకరాల సమీకరణకు అమలుచేసిన ప్యాకేజీనే మలివిడత భూసమీకరణకూ వర్తింపజేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసింది.

**రాజధానిలో 58 ఎకరాల్లో నివాస, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులు**

రాజధాని అమరావతిలోని మూడు ప్రాంతాల్లో నివాస, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టబోతున్నారు. ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లో మందడం, రాయపూడి, పిచ్చుకలపాలెం సమీపంలో దాదాపు 58 ఎకరాల్లో ఈ హై డెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో చేపడతారు. వీటికి టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏ సమావేశంలో ఆమోదం తెలిపారు. పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ, ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. అథారిటీ నిర్ణయాల్ని మంత్రి నారాయణ విలేకర్లకు వివరించారు. ముఖ్యాంశాలు..

**అమరావతిలో ఇప్పటివరకు భూములు కేటాయించిన నాలుగు ఫైవ్‌స్టార్ హోటళ్లకు అనుబంధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి భూములు కేటాయిస్తారు. 10వేల మందికిపైగా కూర్చునే సామర్థ్యంతో నిర్మించే సెంటర్‌కి 2.5 ఎకరాలు, 7,500 నుంచి 10వేల సామర్థ్యంతో చేపట్టే ప్రాజెక్టులకు 2 ఎకరాలు, 7,500 కంటే తక్కువ సామర్థ్యం గల ప్రాజెక్టులకు ఒక ఎకరం చొప్పున కేటాయిస్తారు.**

మందడంలో వివాంతా, హిల్టన్ హోటళ్లకు, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయపాలెంలోని నోవోటెల్‌కు ఇప్పటికే భూములు కేటాయించారు. వాటికి సమీపంలో కన్వెన్షన్ సెంటర్లు నిర్మిస్తారు.

అంతర్జాతీయ విమానాశ్రయం లాంటి అవసరాలకు అమరావతి, పెదకూరపాడు, తుళ్లూరు మండలాల్లో 34,964 ఎకరాల భూములు సమీకరించేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. దానిలో మొదట 20,494 ఎకరాల సమీకరణకు నోటిఫికేషన్ జారీచేస్తారు.అమరావతిలో నిర్మాణ పనులకు వచ్చే రెండేళ్లలో 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమని అంచనా వేశారు. ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారమే నిర్మాణ సంస్థలకు ఇసుక సరఫరా చేసేందుకు ప్రకాశం బ్యారేజీ ఎగువన పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయం. దీని కోసం రెండు కమిటీల ఏర్పాటు.

అమరావతిలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాలు ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి ఆదేశం.

అమరావతిలో సీఆర్‌డీఏ కార్యాలయ భవనం ఆగస్టు 15లోగా ప్రారంభం.

**విమానాశ్రయంపై కేంద్రంతో సంప్రదించండి**

అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంపై కేంద్రంతో సంప్రదింపులు జరపాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. రాజధానిలో ఏ ప్రాజెక్టూ ఆలస్యం కావడానికి వీల్లేదని, కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు వేగంగా అనుమతులివ్వాలని స్పష్టంచేశారు. నిర్మాణ పనులు సరిగ్గా చేయని సంస్థలకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలన్నారు. గడువులోగా పనులు పూర్తిచేసేలా నిర్దేశించాలని తెలిపారు.

**కిమ్స్ వైద్య కళాశాలకు 25 ఎకరాలు**


రాజధానిలో వైద్య కళాశాల ఏర్పాటుకు కిమ్స్ సంస్థకు ప్రభుత్వం 25 ఎకరాలు కేటాయించింది. సీఎం అధ్యక్షతన శనివారం జరిగిన సీఆర్‌డీఏ సమావేశంలో.. రాజధానిలో ఏడు సంస్థలకు కొత్తగా 32.40 ఎకరాలు కేటాయించారు. భాజపా కార్యాలయానికి ఏడాదికి రూ.వెయ్యి లీజు చెల్లించే ప్రాతిపదికన 2 ఎకరాలు కేటాయించారు. 201419 మధ్య భూ కేటాయింపులు జరిగిన ఆరు సంస్థలకు చిన్నపాటి సవరణలతో కేటాయింపులు కొనసాగించారు. వాటిలో సీబీఐ, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ వంటి సంస్థలు ఉన్నాయి. గెయిల్‌కి, అంబికా సంస్థకు గతంలో చేసిన కేటాయింపుల్ని రద్దుచేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. మావోయిస్టు మృతి, కొనసాగుతోన్న కాల్పులు



ఈ కబురు,చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో శనివారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో మావోయిస్టు మృతి చెందినట్టు గుర్తించి స్వాధీనంచేసుకున్నారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిసల్ట్ గార్డ్), (ఎస్‌టీఎఫ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్) బలగాలకు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పుల కొనసాగుతున్నాయి. కాల్పుల ఘటనపై ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో శనివారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో మావోయిస్టు మృతిచెందినట్టు గుర్తించి స్వాధీనంచేసుకున్నారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిసల్ట్ గార్డ్), (ఎస్‌టీఎఫ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్) బలగాలకు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పుల కొనసాగుతున్నాయి. కాల్పుల ఘటనపై ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో శనివారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో మావోయిస్టు మృతిచెందినట్టు గుర్తించి స్వాధీనంచేసుకున్నారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిసల్ట్ గార్డ్), (ఎస్‌టీఎఫ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్) బలగాలకు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పుల కొనసాగుతున్నాయి. కాల్పుల ఘటనపై ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.

# చట్టాలు తెలియకుండా పనిచేస్తున్నారు



ఈ కబురు,హైదరాబాద్: చట్టాలు తెలియకుండా అధికారులు పని చేస్తున్నారని హైకోర్టు వ్యాఖ్యానించింది. రెవెన్యూ చట్టాల గురించి నీటిపారుదలశాఖ అధికారులు కనీస అవగాహన పెంచుకోవాలని సూచించింది. శిఖం పట్టా భూములు, శిఖం సర్కారీ భూములు వేర్వేరని, శిఖం పట్టాదారులు పరిహారానికి అర్హులేనని హైకోర్టు తేల్చి చెప్పింది. కాళేశ్వరం ప్రాజెక్టు కుడికాలువ 9వ ప్యాకేజీలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం మల్కపేట గ్రామ పెద్దచెరువు వద్ద పనులు చేపట్టరాదని, చెరువును నీటితో నింపకుండా ఆదేశాలివ్వాలంటూ ఆ గ్రామానికి చెందిన రైతులు వేర్వేరుగా రెండు పిటిషన్‌లు దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ పనుల వల్ల జీవనాధారమైన పంటలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. పట్టా భూములని, భూసేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలంటూ మే 9న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ కాళేశ్వరం కుడి ప్రధాన కాలువ 12 కిలోమీటర్లు ఉంటుందని, దీనికింద సిరిసిల్ల, వేములవాడ, కోనారావుపేట మండలాల్లో 25,694 ఎకరాల ఆయకట్టు సాగవుతుందన్నారు. మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్తా, సుద్దాల, రామన్నపేట, మరుపాకల గుండా కుడి ప్రధాన కాలువ వెళుతుందని, ఇక్కడ రైతులు తరచూ పనులను అడ్డుకుంటున్నారన్నారు. మల్కపేట చెరువు (పెద్దచెరువు) కోనారావుపేట మండలం వరకు 9.200 కి.మీ. పూర్తయిందని, అక్కడి వరకు నీటిని వదులుతున్నట్లు తెలిపారు. మల్కపేట, నాగారం, సుద్దాల, మరుపాక చెరువులను నీటితో నింపడం వల్ల భూగర్భ జలమట్టం పెరిగి పంటలకు ఉపయోగపడుతుందన్నారు. పిటిషనర్ల భూములు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని, భూసేకరణ చట్ట ప్రకారం వీటికి పరిహారం చెల్లింపు ఉండదన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి భూ రెవెన్యూ చట్టంలో 1317 ఫసలి సెక్షన్ 24 కింద శిఖం సర్కారీ భూములు ప్రభుత్వానికే చెందుతాయన్నారు. ఇక్కడ రైతులకు శిఖం పట్టా భూములని, రెవెన్యూ రికార్డుల్లో కూడా పట్టా భూములుగా నమోదయ్యాయన్నారు. శిఖం పట్టా భూముల్లో కాళేశ్వరం కుడికాలువ పనులు చేపట్టేట్లయితే భూసేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలన్నారు. శిఖం సర్కారీ భూములైతే పనులను కొనసాగించవచ్చంటూ పిటిషన్‌లపై విచారణను మూసివేశారు.

# దేశంలోనే తొలి కోఆపరేటివ్ యూనివర్సిటీ.. శంకుస్థాపన చేసిన అమిత్ షా



ఈ కబురు: గుజరాత్‌లో నిర్మించనున్న దేశంలోనే మొట్టమొదటి కోఆపరేటివ్ యూనివర్సిటీ ఈ రంగంలో బంధుప్రీతికి ముగింపు పలుకుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షాఅన్నారు. ఇకపై శిక్షణ పొందిన వారికి మాత్రమే ఈ సెక్టార్‌లో ఉపాధి లభిస్తుందని నొక్కి చెప్పారు. తద్వారా అశ్రిత పక్షపాతం అంతమవుతుందని అభిప్రాయపడ్డారు. గుజరాత్‌లోని ఆనంద్ జిల్లాలో నిర్మించనున్న దేశంలోనే తొలి త్రిభువన్ కోఆపరేటివ్ విశ్వవిద్యాలయానికి ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం నంద్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన సభలో ప్రసంగించారు. గతంలో సహకారం రంగం అభివృద్ధి కోసం శిక్షణ ఇవ్వడానికి సరైన వ్యవస్థ లేదని తెలిపారు. సంఘంలో చేరిన తర్వాత ఎంప్లాయీస్‌కు ట్రెయినింగ్ ఇచ్చేవారని, కానీ ప్రస్తుత యూనివర్సిటీ ఏర్పడిన తర్వాత శిక్షణ పొందిన వారికి మాత్రమే ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు.భారతదేశ కోఆపరేటివ్ సెక్టార్‌లో ప్రతిభకు కొరత లేదని, కానీ దేశానికి శిక్షణ పొందిన వ్యక్తులు, నిపుణులు అవసరమని అభిప్రాయపడ్డారు. త్రిభువన్ యూనివర్సిటీ ఆ లోటును పూడుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విశ్వవిద్యాలయంలో యువత సాంకేతిక నైపుణ్యం, అకౌంటింగ్, శాస్త్రీయ విధానం, మార్కెటింగ్ సహా అన్ని లక్షణాలను నేర్చుకుంటారని, సహకార రంగంలోని అనేక సమస్యలను ఈ యూనివర్సిటీ పరిష్కరిస్తుందని తెలిపారు.

# ఆయన ప్రజలను చంపుతూనే ఉంటారు: పుతిన్ తీరుపై ట్రంప్ అసహనం



ఈ కబురు: ఉక్రెయిన్‌పై రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నానాతంటాలు పడుతున్నారు. ఆ దిశగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అసహనం వ్యక్తంచేస్తోన్న ఆయన.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై పరుష వ్యాఖ్యలు చేశారు. అలాగే మాస్కోపై మరిన్ని ఆంక్షలు ఉండొచ్చని బెదిరింపులకు పాల్పడ్డారు. ‘‘ఆయన (పుతిన్) అంతే. మనుషులను చంపుతూనే ఉండాలని కోరుకుంటున్నారు. అది ఏమాత్రం మంచిదికాదు’’ అని మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు .అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10 గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అశాలపై పుతిన్‌ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్నిస్వయంగా ట్రంప్ ఆ తర్వాత అంగీకరించారు. ఈ విషయంపై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే.. ‘‘మేము ఈ రోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్‌లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు’’ అని ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు.

ఆ అంశంపై పుతిన్ సహాయకుడు యూరీ ఉష్కోవ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు సూటిగా చర్చించుకొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా.. పుతిన్ మాత్రం తిరస్కరించారు. ఈ యుద్ధానికి కారణమైన అంశాల్లో రష్యా లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పారు. అదే సమయంలో దౌత్య మార్గంలో అంతిమంగా పరిష్కరించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. యుద్ధ విరమణ కోసం ట్రంప్‌పుతిన్ చర్చించుకోవడం ఇది ఆరోసారి. ఉక్రెయిన్‌పై కఠిన వైఖరితో వ్యవహరిస్తోన్న రష్యా.. అమెరికా అధ్యక్షుడితో సమావేశం ముగిసిన కొద్దిసేపటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా 13 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని భారీ దాడులు జరిపిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ వద్ద మోడీ తలవంచుతాడు: రాహుల్ గాంధీ

ఈ కబురు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన 26 శాతం పరస్పర టారిఫ్‌లు అమలులోకి రావడానికి ఇంకా మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండగా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఆ డెడ్‌లైన్‌కు ముందు కచ్చితంగా ట్రంప్ వద్ద తల వంచుతారని ట్విటర్ వేదికగా ఎద్దేవా చేశారు. దీనికి కౌంటర్ గా కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ భారత్ స్వప్రయోజనాలను కాపాడే విధంగానే అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదురుతుందని చెప్పారు. జులై 9కు ముందే రెండు దేశాల మధ్య తాత్కాలిక ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.

కొనసాగుతున్న చర్చలుఈ టారిఫ్ వివాదం మొదలైనప్పటి నుంచి రెండు దేశాల మధ్య వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా డెయిరీ, వ్యవసాయ రంగాల్లోకి భారత మార్కెట్ ప్రవేశానికి ఒత్తిడి తెస్తున్నప్పటికీ, భారత్ తన స్థానిక వ్యవసాయ, పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాల కోసం టారిఫ్ తగ్గించడానికి నిరాకరిస్తోంది. ఇదే సమయంలో భారత్ కార్మికాధారిత రంగాలు టెక్స్ టైల్, ఆభరణాలు, లెదర్, కెమికల్స్ వంటివాటిలో అమెరికా మార్కెట్ లోకి ప్రవేశానికి అవకాశం కోరుతోంది.వాణిజ్య ప్రతినిధి రాజేశ్ అగర్వాల్ నేతృత్వంలో చర్చలు వాషింగ్టన్‌లో భారత వాణిజ్య ప్రతినిధి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని బృందం చర్చల కోసం తమ పర్యటనను పొడిగించినప్పటికీ, ఇంకా చాలా సమస్యలకు పరిష్కారం లభించలేదు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన ఓ వ్యాపార సమావేశంలో మాట్లాడిన వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్.. ‘భారత్ ఎప్పుడూ డెడ్‌లైన్‌ల ఆధారంగా ఒప్పందాలు కుదుర్చుకోదు. రైతులు, డెయిరీ రంగ ప్రయోజనాలు కాపాడే విధంగా, పరస్పర లాభదాయకమైన ఒప్పందం అయితేనే ముందుకు సాగుతాం’ అని స్పష్టం చేశారు.

# కెమికల్స్ దిగ్గజంగా భారత్!!

- ప్రపంచ స్థాయి రసాయన హబ్‌లు నెలకొల్పాలి
- 8 పోర్ట్–ఇన్‌ఫ్రా క్లస్టర్లు ఏర్పాటు చేయాలి
- అప్పుడే అగ్రగామిగా ఎదుగుతాం నీతి ఆయోగ్ నివేదిక



**న్యూఢిల్లీ:** దేశీయంగా ప్రపంచ స్థాయి కెమికల్ హబ్‌స్‌ను నెలకొల్పడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని నీతి ఆయోగ్ ఒక నివేదికలో సూచించింది. అలాగే అత్యధిక సామర్థ్యాలుండే ఎనిమిది పోర్ట్-ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని పేర్కొంది. అప్పుడే గ్లోబల్ కెమికల్ తయారీ దిగ్గజంగా భారత్ ఎదగగలదని పేర్కొంది. "రసాయనాల పరిశ్రమ: అంతర్జాతీయ వేల్యూ చెయిన్‌లో (జీవీసీ) భారత భాగస్వామ్యానికి దన్ను" పేరిట రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వివరించింది. 2040 నాటికి భారత్ 1 లక్ష కోట్ల డాలర్ల రసాయనాల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నీతి ఆయోగ్ తెలిపింది. నివేదిక ప్రకారం.. 2023లో జీవీసీలో 3.5 శాతంగా ఉన్న భారత్ వాటా 2040 నాటికి 5-6 శాతానికి పెరగనుందని, 2030 నాటికి అదనంగా 7 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని వివరించింది. గ్లోబల్ కెమికల్ వేల్యూ చెయిన్‌లో భారత్ వాటా 3.5 శాతమే ఉండటం, 2023లో రసాయనాల వాణిజ్య లోటు 31 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉండటమనేది ముడి సరుకు, ఇతరత్రా స్పెషాలిటీ రసాయనాల కోసం ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తున్న విషయాన్ని తెలియజేస్తోందని రిపోర్ట్ పేర్కొంది.

నివేదికలోని మరిన్ని విశేషాలు..

- సమగ్ర ఆర్థిక, ఆర్థికేతర సంస్కరణలు అమలు చేస్తే భారత రసాయనాల పరిశ్రమ 2040 నాటికి 1 లక్ష కోట్ల డాలర్ల స్థాయికి చేరేందుకు, జీవీసీలో వాటాను 12 శాతానికి పెంచుకునేందుకు దోహదపడుతుంది. తద్వారా శక్తివంతమైన గ్లోబల్ కెమికల్ కేంద్రంగా భారత్ ఎదగవచ్చు.
- కేంద్ర స్థాయిలో ఒక సాధికారిక కమిటీని వేయాలి. ఉమ్మడిగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, వీజీఎఫ్ మొదలైన వాటి కోసం బడ్జెట్ కేటాయింపులతో సాధికారిక కమిటీ కింద కెమికల్ ఫండ్ ఏర్పాటు చేయాలి. హబ్ స్థాయిలోని అడ్మినిస్ట్రేటివ్ యంత్రాంగం, మొత్తం హబ్ నిర్వహణను పర్యవేక్షించాలి.
- పోర్టుల్లో రసాయనాల ట్రేడింగ్‌కు సవాలుగా ఉంటున్న మౌలిక సదుపాయాల అంతరాలను పరిష్కరించడంలో పోర్టులకు తగు సూచనలివ్వగలిగేలా కెమికల్ కమిటీ కూర్పు ఉండాలి. అత్యధిక సామర్థ్యాలున్న 8 పోర్ట్ క్లస్టర్‌స్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.
- దిగుమతులు, ఎగుమతి సామర్థ్యాలు, సోర్సింగ్ కోసం ఒకే దేశంపై ఆధారపడటం, మార్కెట్ ప్రాధాన్యత తదితర అంశాల ఆధారంగా అదనంగా రసాయనాలను ఉత్పత్తి చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలివ్వాలి.
- పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండేలా పర్యావరణ అనుమతుల (ఈసీ) ప్రక్రియను వేగవంతం చేయాలి. కాల పరిమితులు, నిబంధనల అమలును పర్యవేక్షించేలా పరిశ్రమలు, అంతర్గత వాణిజ్యం ప్రోత్సాహక విభాగం డీపీఐఐటీ కింద ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా ఈసీ క్లియరెన్స్ ప్రక్రియలను సరళతరం, వేగవంతం చేయాలి. తరచుగా నివేదికలను ప్రచురించాలి. ఈఏసీకి మరింత స్వయం ప్రతిపత్తినివ్వాలి.
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో (ఎఫ్‌టీఏ) రసాయనాల పరిశ్రమ కోసం నిర్దిష్ట నిబంధనలను చేర్చేలా భారత్ చర్చలు జరపవచ్చు. పరిశ్రమ ప్రయోజనాలను పరిరక్షించేలా టారిఫ్ కోటాలు లేదా కీలకమైన ముడిసరుకు, పెట్రోకెమికల్ ఫీడ్‌స్టాక్‌లపై సుంకాల పరంగా మినహాయింపులులాంటివి చేర్చే అవకాశాలను పరిశీలించవచ్చు.
- అంతర్జాతీయంగా పోటీపడటంలో భారత రసాయన రంగం పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఫీడ్‌స్టాక్ కోసం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడటం పెద్ద సవాలుగా ఉంటోంది. ఫలితంగా 2023లో 31 బిలియన్ డాలర్ల మేర వాణిజ్య లోటు నమోదైంది.
- అంతర్జాతీయంగా పోటీ సంస్థలతో పోల్చి చూసినప్పుడు మౌలిక సదుపాయాల్లో అంతరాలు, కాలం చెల్లిన పారిశ్రామిక క్లస్టర్లు, భారీ స్థాయి లాజిస్టిక్స్ వ్యయాలు మొదలైనవి దేశీ సంస్థలకు ప్రతికూలంగా ఉంటున్నాయి.
- దీనికి తోడు పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలపై భారత్ పెట్టే పెట్టుబడులు కూడా చాలా తక్కువగా ఉంటున్నాయి. అంతర్జాతీయంగా ఇది సగటున 2.3 శాతంగా ఉండగా, భారత్‌లో 0.7 శాతంగానే ఉంది. అత్యంత విలువైన రసాయనాలను దేశీయంగా ఆవిష్కరించడానికి ఇది ఆటంకంగా ఉంటోంది.
- నియంత్రణ సంస్థలపరమైన జాప్యాలు, ముఖ్యంగా పర్యావరణ అనుమతులపరంగా నెలకొన్న సవాళ్లు, పరిస్థితులకు తగ్గట్లు పరిశ్రమ ఎదగడంలో అవరోధాలుగా ఉంటున్నాయి.
- పరిశ్రమలో నైపుణ్యాలున్న ప్రొఫెషనల్స్ కొరత 30 శాతం మేర ఉంది. ముఖ్యంగా గ్రీన్ కెమిస్ట్రీ, నానో టెక్నాలజీ, ప్రాసెస్ సేఫ్టీ లాంటి కొత్త విభాగాల్లో ఇది మరింత తీవ్రంగా ఉంది.
- ప్రస్తుత సవాళ్లను పరిష్కరించి, ప్రతిపాదిత సంస్కరణలను అమలు చేస్తే, భారత్ అంతర్జాతీయంగా పోటీ పడే సామర్థ్యాలను పెంచుకోవచ్చు. పెట్టుబడులను ఆకర్షించవచ్చు. గ్లోబల్ వేల్యూ చెయిన్‌కి సారథ్యం వహించేలా రసాయనాల రంగాన్ని పటిష్టంగా తీర్చిదిద్దుకోవచ్చు.




## టాటా కొత్త ఈవీ తయారీ ప్రారంభం.. ధర ఎంతంటే..

టాటా మోటార్స్ అధికారికంగా 'హారియర్. ఈవీ' ఉత్పత్తిని ప్రారంభించినట్లు తెలిపింది. కంపెనీ తన పుణె ప్లాంటులో ఈమేరకు ప్రొడక్షన్‌ను మొదలు పెట్టినట్లు పేర్కొంది. హారియర్. ఈవీ డెలివరీలు 2025 జులైలోనే ప్రారంభం కానున్నాయి. దాంతో కంపెనీ ఈమేరకు తయారీని మొదలుపెట్టినట్లు స్పష్టం చేసింది. జూన్ 27న ఈ హారియర్.ఈవీ వేరియంట్ ధరలు ప్రకటించిన తరువాత వీటి కోసం బుకింగ్‌లను ప్రారంభించింది. జులై 2న అధికారికంగా ఈ కార్ల బుకింగ్‌లు స్వీకరించింది. ఇప్పటికే భద్రత పట్ల దాని నిబద్ధతను చూపుతూ హారియర్.ఈవీ భారత్ ఎన్‌సీఏపీ 5స్టార్ రేటింగ్‌ను సాధించింది. వయోజనుల భద్రతతో 32/32, పిల్లల రక్షణకు 45/49 మార్కును సాధించింది. ఈ విభాగంలో అత్యధిక భద్రతా స్కోర్లలో ఇది ఒకటి. హారియర్.ఈవీ వివిధ కాన్ఫిగరేషన్లలో లభిస్తుందని కంపెనీ తెలిపింది. ఇందులో రెండు బ్యాటరీ 65 కిలోవాట్, 75 కిలోవాట్ వేరియంట్‌లు ఉన్నాయి. రెండింటిలోనూ డిఫాల్ట్‌గా రియర్ వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) సింగిల్ మోటార్ సెటప్ ఉంది. అయితే 75 కిలోవాట్ వేరియంట్ మెరుగైన పనితీరు కోసం ఆల్ వీల్ డ్రైవ్ (ఏడబ్ల్యుడీ) డ్యూయల్ మోటార్ కాన్ఫిగరేషన్ అందిస్తున్నట్లు పేర్కొంది. వేరియంట్‌ను అనుసరించి ఈ ఈవీ ధర రూ.21.49 లక్షలు (ఎక్స్‌షోరూమ్) నుంచి రూ.28.99 లక్షలు వరకు ఉంది.



## 'ఏఐ' ఎఫెక్ట్.. భారత్ నైపుణ్యాలను పెంచుకోవాల్సిందే!

**ఇంటర్నెట్ డెస్క్: కృత్రిమ మేధ కొత్త పుంతలు తొక్కుతోంది. తయారీ, వ్యాపార నిర్వహణ, ఆరోగ్యం, విద్య, కస్టమర్ సర్వీసెస్ తదితర అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. దీంతో.. భారత్ సైతం ఈ సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని ఓ నివేదిక చాటిచెప్పింది. ప్రపంచంలోనే అతిపెద్ద శ్రామిక శక్తిని కలిగి ఉన్నప్పటికీ.. ప్రభావవంతమైన, అందుబాటులో ఉన్న ఏఐ నైపుణ్యాలను వారికి వెంటనే అందించాల్సిన అవసరం ఉందని తెలిపింది.**

గూగుల్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ)ల సహకారంతో ఏవీపీఎన్ అనే సంస్థ 'ఏఐ ఫర్ ఆల్: బిల్డింగ్ ఆన్ ఏఐరెడీ వర్క్‌ఫోర్స్ ఇన్ ఆసియాపసిఫిక్' పేరిట ఓ నివేదికను రూపొందించింది. కృత్రిమ మేధ రంగంలో భారత్‌కు ఉన్న అవకాశాలు, సవాళ్లను ఇందులో పొందుపర్చింది. నివేదిక ప్రకారం.. 2030 నాటికి 'ఆసియాపసిఫిక్' ప్రాంత జీడీపీకి కృత్రిమ మేధ 3 ట్రిలియన్ డాలర్ల వరకు ఆదాయం ఆర్జించగలదు. యువశక్తి, వేగంగా అభివృద్ధి చెందుతున్న జనాభా కలిగిన భారత్ ఇందులో కీలక పాత్ర పోషించగలదు.

ఏఐ ఆధారిత ఆటోమేషన్‌లో పురోగతిని లెక్కలోకి తీసుకుంటే.. డేటా ఎంట్రీ, షెడ్యూలింగ్, కస్టమర్ సర్వీస్ వంటి అడ్మినిస్ట్రేటివ్, సపోర్ట్ రంగాల్లోని ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉంది. ఈ తరహా ఉద్యోగాల్లో మహిళలు, అసంఘటిత కార్మికులు, డిజిటల్ అక్షరాస్యతలో వెనుకబడినవారే ఎక్కువగా ఉన్నారు. తయారీ, టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెద్దమొత్తంలో అసంఘటిత కార్మికులు ఉన్నారు. ఈ రంగాలను ఏఐ, ఆటోమేషన్‌లు తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఏఐ స్కిల్‌స్‌ను అందిపుచ్చుకోని క్రమంలో వీరు ఉద్యోగ మార్కెట్‌లో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది.

దేశ యువతలో చాలామంది ప్రస్తుతం తమ మొదటి ఉద్యోగ వేటలో ఉన్నారు లేదా మెరుగైన అవకాశాల కోసం నైపుణ్యాలను పెంచుకోవాలని ఆశిస్తున్నారు. నివేదిక ప్రకారం.. యువత పొందుతున్న నైపుణ్య శిక్షణకు, సంస్థలు ఆశిస్తున్న వాటిమధ్య సంబంధం లేనట్లు కనిపిస్తోంది.

అభ్యర్థుల విషయంలో కొన్నేళ్ల క్రితం ఉన్నవాటితో పోలిస్తే చాలా భిన్నమైన ప్రొఫైల్‌లను నేడు సంస్థలు కోరుకుంటున్నాయి. కేవలం డిగ్రీలే కాకుండా.. క్రిటికల్ థింకింగ్, అవసరానికి తగినట్లు తమనుతాము మార్చుకోవడం, ఏఐ టూల్‌స్‌ను సమర్థంగా ఉపయోగించడం వంటి నైపుణ్యాల కోసం చూస్తున్నాయి.

భారత్‌లో 'ఏఐ'ను అందిపుచ్చుకునే విషయంలో డిజిటల్ యాక్సెస్ కూడా ప్రధాన అడ్డంకి. అనేక గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఇప్పటికీ స్మార్ట్‌ఫోన్‌లు, ఇంటర్నెట్ సదుపాయం లేదు. ఉజ్వల ఏఐ భవిష్యత్తు కోసం ఈ డిజిటల్ అంతరాలను తగ్గించాలని నివేదిక సిఫార్సు చేసింది.

పాకిస్థాన్‌లో మైక్రోసాఫ్ట్ మూతపడింది

దేశ శ్రామిక శక్తిలో దాదాపు 35 శాతం మహిళలే. ఆటోమేషన్ ముప్పు పొంచి ఉన్న ఆఫీస్ సపోర్ట్, రిటైల్ సేవల వంటి రంగాల్లో వీరి ప్రాతినిధ్యమే అధికం. కుటుంబ బాధ్యతల కారణంగా చాలా మంది మహిళలు ఉద్యోగాల నుంచి వైదొగులుతున్నారు. తిరిగి వచ్చే క్రమంలో.. వేగంగా మారుతున్న ఉద్యోగ మార్కెట్ నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మహిళల కోసం అనువైన, సందర్భోచిత ఏఐ నైపుణ్య కార్యక్రమాలను రూపొందించాలని సూచించింది.

2024లో దేశంలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు కూడా ఉద్యోగ అవకాశాల కోసం ఇబ్బంది పడ్డారని ఓ వార్తాసంస్థ కథనాన్ని ఈ నివేదిక ఉటంకించింది. దీని ప్రకారం.. 15 లక్షల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లలో 10 శాతం మందికే ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగ డిమాండ్లకు అనుగుణంగా శిక్షణను అందించాల్సిన అవసరం ఉందని నివేదిక తెలిపింది.

ఏఐ నైపుణ్యాలు కలిగిన శ్రామిక శక్తి పెంపు కోసం దోహదపడే అనేక చర్యలను నివేదిక సిఫార్సు చేసింది.

ఫ్రెషర్లు, అసంఘటిత కార్మికులు, మహిళలు, డిజిటల్ అక్షరాస్యతలో వెనుకబడినవారు.. ఇలా ఉద్యోగార్థుల వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శిక్షణ కార్యక్రమాలు రూపొందించాలి.

సర్వేలో పాల్గొన్న వారిలో 40 శాతం మంది నిజ జీవితంలో ఉపయోగపడే, పరిస్థితులకు తగిన శిక్షణను కోరుకున్నారు. ఈ నేపథ్యంలో ఉపాధి అవకాశాలు కల్పించే ప్రాక్టికల్ నైపుణ్యాలపై దృష్టి సారించాలి.

సర్వేలో పాల్గొన్నవారిలో కేవలం 15 శాతం మంది మాత్రమే ఏఐ నైపుణ్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారత్‌లో ఈ సంఖ్య మరింత తక్కువ! ఈ నేపథ్యంలో ఏఐ శిక్షణపై మరింత అవగాహన, భాగస్వామ్యం అవసరం.

భారత్‌లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (MSME) వ్యాపారాలు 90 శాతానికి పైగా ఉన్నాయి. వీటిలోని చాలా వరకు ఉద్యోగులకు ఏఐ టూల్స్‌లో శిక్షణ ఇచ్చేందుకు వనరులు లేవు. దీని కోసం ప్రభుత్వం, ప్రైవేటు రంగాల నుంచి మద్దతు అవసరం.

మహిళలు, డిజిటల్ అక్షరాస్యతలో వెనుకబడినవారిని పరిగణనలోకి తీసుకోకపోతే.. ఏఐ విషయంలో ఇప్పటికే ఉన్న అసమానతలను మరింత తీవ్రతరమవుతాయి. ఈ విషయంలో అప్రమత్తత అవసరం.

## ఎంతో హెచ్చరించా.. వినలేదు.. చివరకు..



బ్యాంకులో డబ్బు ఉంటే పెద్దగా సంపద సృష్టి జరగదు. పైగా పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి దాని విలువ తగ్గిపోతుంది. ప్రస్తుతం రూ.100కు కొనుగోలు చేసే వస్తువులను 10 ఏళ్ల తర్వాత కొనాలంటే అంతకంటే ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. ఇదే సూత్రాన్ని తెలుపుతూ రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి కొన్ని విషయాలను తన ఎక్స్‌లో పంచుకున్నారు. కొన్ని విలువైన ఆర్థిక అంశాలను కొందరు చాలా శ్రద్ధతో విని పాటిస్తారని, ఇంకొందరు చాలా తేలికగా తీసుకుంటారని చెప్పారు. 'పందులకు పాడటం నేర్పకండి.. ఇది మీ సమయాన్ని వృథా చేస్తుంది. దాంతోపాటు మీ వల్ల పందికి కూడా చికాకు కలుగుతుంది. నేను ఒక స్నేహితురాలితో మాట్లాడుతుంటే పొదుపు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఆమె, తన భర్త స్థానిక బ్యాంకులో డాలర్ల రూపంలో పొదుపు చేశామని చెప్పారు. అందుకు ఆమె చాలా గర్వపడింది. తన పొదుపు విలువ రానున్న రోజుల్లో తగ్గుతుందని ఎంతో హెచ్చరించాను. ఆమె తీరు పాడటం నేర్చుకోవడానికి ఇష్టపడని పందిలా మారింది. ఈ సంఘటన 1973లో హవాయిలో జరిగింది' అన్నారు. 'అప్పటి నుంచి ఇప్పటివరకు డాలర్ విలువ 95 శాతం కోల్పోయింది. నేను గతంలో చేసిన హెచ్చరికలో భాగంగా ఆహారం ధర పెరుగుతుండడం గమనించారా అని ఆమెను అడిగాను. అప్పుడైనా అందులో దాగిఉన్న ద్రవ్యోల్బణ అంశాన్ని ఆమె గ్రహించలేకపోయింది. మీరందరూ నాతో ఏకీభవిస్తారని నేను ఆశించను. మీరు అనుసరిస్తున్న తీరును నేను అభినందిస్తాను. బ్యాంకులో పెద్ద మొత్తంలో డబ్బు ఉన్న నా స్నేహితుల గురించి నాకు దిగులు లేదు. డబ్బును దీర్ఘకాలంలో మంచి రాబడినిచ్చే సాధనంలో పెట్టుబడి పెట్టకుండా కేవలం బ్యాంకు ఖాతాల్లో సేవ్ చేసేవారు లూజర్స్‌తో సమానం. ఈ విషయాలు నా పుస్తకంలోనూ రాశాను' అని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..



పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..

**బంగారం గురించి..**

బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా (24 carat Gold ) చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్, బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంది. నగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు. బంగారంతో చేయించుకునే ఆభరణాలన్నీ 22 క్యారెట్లు/916 స్వచ్ఛతతో ఉంటాయి. ఈ ధర కోసం మేలిమి బంగారం ధరను 91.6 శాతంతో గుణిస్తే సరిపోతుంది. బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయి. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. తగ్గినా అంతే. మన దేశం బంగారం కోసం దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడినందున డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతుంది. కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు, సుంకాలు ముందుగా కలపకుండా లోహాల ధరలను ప్రకటిస్తుంటాయి. దీనివల్ల ధర తక్కువగా కనపడుతుంది. ఆభరణం నచ్చి, బిల్లు వేయమన్నప్పుడు, పన్నులు/సుంకాలు కలిపితే.. ఏ ప్రాంతంలో అయినా బంగారానికి ఒకటే ధర అవుతుంది. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీల్లో మాత్రం ప్రతి దుకాణానికీ తేడా ఉంటుంది. కొంతమంది వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తాం.. అప్పుడు 3 శాతం జీఎస్‌టీ కట్టాల్సిన అవసరం ఉండదని చెబుతుంటారు. అయితే బిల్లు లేకుండా కొంటే కొన్ని చిక్కులు ఎదుర్కోవాలి. బంగారం నాణ్యత సరిగా లేకుంటే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. ఆభరణం మరమ్మతులకూ బాధ్యత వహించరు. కాబట్టి బంగారం కొనేటప్పుడు బిల్లు ముఖ్యం.

# కుమారులతో పవన్ కల్యాణ్.. ఫొటో వైరల్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన కుమారులతో ఉన్న ఫొటో వైరల్‌గా మారింది. పెద్ద కుమారుడు అకీరా నందన్, చిన్న కుమారుడు మార్క్ శంకర్‌లతో కలిసి శుక్రవారం ఆయన మంగళగిరిలోని తన నివాసానికి చేరుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. 'తండ్రీ తనయులు' అనే క్యాప్షన్‌తో ఫ్యాన్స్ దీన్ని పంచుకుంటున్నారు.

మంగళగిరి చేరుకున్న పవన్ అధికారులతో, పార్టీ ప్రతినిధులతో కలిసి ముఖ్యమైన విషయాలపై చర్చించారు. అనంతరం మార్కాపురం నియోజకవర్గం పర్యటనకు బయలుదేరారు. నేడు మార్కాపురం నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. జలజీవన్ మిషన్ కింద రూ.1,290 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు

## 'మీర్జాపూర్' సినిమా.. మరో నెలలో షూటింగ్ ప్రారంభం!

యువతను విశేషంగా ఆకట్టుకున్న వెబ్ సిరీస్‌ల్లో 'మీర్జాపూర్' ఒకటి. యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సిరీస్ ప్రైమ్ వీడియో వేదికగా విడుదలై అంతటా పాపులారిటీ సొంతం చేసుకుంది. ఇప్పుడీ సిరీస్ సినిమాగా రానున్న విషయం తెలిసిందే. తాజాగా నటుడు పంకజ్ త్రిపాఠి దీని గురించి మాట్లాడారు.

'మీర్జాపూర్ ది ఫిల్మ్' పేరుతో ఇది సిద్ధం కానుంది. ఈ కథలో ఎంతో కీలకమైన కాలీన్ భయ్యా పాత్రలో పంకజ్ త్రిపాఠి కనిపించనున్నారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ. ''ఇది ఎప్పుడు మీ ముందుకువస్తుందో కచ్చితంగా అయితే చెప్పలేను. కుటుంబంతో కలిసి వెకేషన్‌కు వెళ్లి తిరిగి వచ్చాను. 'మీర్జాపూర్' సినిమా గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఒకటి మాత్రం చెప్పగలను. మరో నెలలో దీని రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని మాత్రం నేను నమ్ముతున్నాను'' అని చెప్పారు.

'మీర్జాపూర్'ను సృష్టించిన పునీత్ కృష్ణ దీనికి కథ అందించారు. గుర్మీత్‌సింగ్ దర్శకత్వం వహించనున్నారు. 2026లో విడుదల చేస్తామని నిర్మాత ఫర్హాన్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.



# అనుష్క అభిమానులకు నిరాశ.. 'ఘాటి' మరోసారి వాయిదా



ఇంటర్నెట్‌డెస్క్: అగ్ర కథానాయిక అనుష్క శెట్టి అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. ఆమెను తిరిగి వెండితెరపై చూడాలని ఆశించిన ప్రేక్షకులకు మళ్లీ ఎదురుచూపులే మిగిలాయి. ఆమె ప్రధానపాత్రలో నటిస్తోన్న 'ఘాటి' సినిమా మరోసారి వాయిదా పడింది. సుమారు వారం రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం విడుదలను వాయిదా వేస్తున్నట్లు టీమ్ నేడు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. "సినిమా ఒక జీవనదిలాంటిది.. అది ప్రవహిస్తుంటుంది. 'ఘాటి' కేవలం సినిమా మాత్రమే కాదు. ఇది ఒక ప్రతిధ్వని.. ఒక అడవి గాలి.. మట్టి నుండి పుట్టిన కథ. ప్రతి ఫ్రేమ్‌ను మీకు అద్భుతంగా అందించాలనే ఉద్దేశంతో ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నాం. ఈ నిరీక్షణ మీకు ఎప్పటికీ గుర్తుండిపోయే, మధురమైన అనుభూతిని అందిస్తుందని మేము నమ్ముతున్నాం. ఈ ప్రయాణంలో మీరు మాపై చూపించిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు" అని టీమ్ పేర్కొంది. 2023లో విడుదలైన 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' తర్వాత అనుష్క నటిస్తోన్న చిత్రమిది. కథానాయిక ప్రాధాన్యమున్న చిత్రంగా ఇది సిద్ధమవుతోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. 'వేదం' తర్వాత అనుష్క - క్రిష్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిదే కావడం విశేషం. యాక్షన్ క్రైమ్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతోంది. విక్రమ్ ప్రభు, రమ్య కృష్ణ, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను అలరించాయి. అనుష్కతో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఇటీవల విక్రమ్ ప్రభు స్పందించారు. ఈ సినిమా కోసం తాను 8 కిలోల బరువు తగ్గానని చెప్పారు. అనుష్కతో కలిసి వర్క్ చేయడం ఎంతో సరదాగా ఉందన్నారు. ఆమె నుంచి నటనకు సంబంధించి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పారు. మాదకద్రవ్యాల మాఫియా నేపథ్యానికి ఓ బలమైన సామాజిక అంశాన్ని ముడిపెట్టి క్రిష్ ఈ కథను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. వేసవి కానుకగా ఏప్రిల్ 18న దీనిని విడుదల చేయాలని టీమ్ తొలుత భావించింది. అయితే అనివార్య కారణాల వల్ల అది వాయిదా పడింది. దీంతో జులై 11న విడుదల చేస్తామని టీమ్ ప్రకటించినప్పటికీ మరోసారి వాయిదా వేసింది. వీఎఫ్‌ఎక్స్ వర్క్స్ కారణంగా ఇది వాయిదా పడినట్లు సమాచారం

# ఐశ్వర్యారాయ్‌తో విడాకులంటూ ప్రచారం.. స్పందించిన అభిషేక్ బచ్చన్

బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ , నటి ఐశ్వర్యారాయ్ విడిపోతున్నారంటూ కొంతకాలంగా సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా అభిషేక్ బచ్చన్ పరోక్షంగా స్పందించారు. సోషల్‌మీడియా ప్రచారాలకు తాము అంతగా ప్రాధాన్యం ఇవ్వమన్నారు. ఆన్‌లైన్ వేదికగా వచ్చే పోస్టులు, కామెంట్స్ తమపై ప్రభావం చూపించవన్నారు.

''వర్క్‌కు సంబంధించిన చాలా విషయాల గురించి మా కుటుంబమంతా చర్చించుకుంటాం. అలా అని దానికే ప్రాధాన్యం ఇవ్వం. వేరే విషయాల గురించీ మేము మాట్లాడుకుంటాం. సినీ రంగానికి చెందిన కుటుంబంలో పుట్టి పెరిగాను. దానివల్ల ఎలాంటి విషయాలను సీరియస్‌గా తీసుకోవాలి, ఎలాంటి విషయాలను వదిలేయాలనే దానిపై నాకంటూ ఒక అవగాహన ఉంది. సోషల్‌మీడియాలో వచ్చే వార్తలు నాపై ఏరకంగానూ ప్రభావం చూపించవు. మరో విషయం ఏమిటంటే.. మా అమ్మ, నా భార్య బయట ప్రపంచం చేసే వ్యాఖ్యలను మా కుటుంబంలోకి తీసుకురారు'' అని అభిషేక్ బచ్చన్ తెలిపారు. తమ కుటుంబమంతా సంతోషంగా జీవిస్తున్నట్లు వెల్లడించారు. 1995లో స్విట్జర్లాండ్‌లో తాను మొదటిసారి ఐశ్వర్యను కలిశానని చెప్పారు. ''మా నాన్న నటించిన ఓ సినిమా షూట్ కోసం స్విట్జర్లాండ్ వెళ్లినప్పుడు.. బాబీదేవోల్ వల్ల అక్కడ ఐశ్వర్యను కలిశా. బాబీదేవోల్, ఐశ్వర్య ఓ సినిమా షూట్ కోసం అక్కడికి వచ్చారు. మేమంతా కలిసి డిన్నర్‌కు వెళ్లాం. ఆ సమయంలో ఆమెతో చాలా విషయాలు మాట్లాడాను. అయితే నా మాటలు తనకు సరిగ్గా అర్థం కాలేదని చాలా కాలం తర్వాత ఆమె నాతో చెప్పింది'' అని అన్నారు.

అనంతరం తమ కుమార్తె ఆరాధ్య గురించి మాట్లాడారు. ఆరాధ్యకు ఫోన్ లేదని అన్నారు. ''ఆరాధ్య.. మా కుటుంబ గౌరవం, సంతోషం. ఆమె విషయంలో మేము ఎంతో సంతోషంగా ఉన్నాం. తనకు ఫోన్ లేదు. ఏ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లోనూ ఖాతా లేదు. తన వ్యక్తిత్వానికి మేము ఇబ్బంది కలిగించాలనుకోవడం లేదు. తనొక అద్భుతమైన మహిళగా అభివృద్ధి చెందుతోంది. ఆ క్రెడిట్ పూర్తిగా ఐశ్వర్యకే ఇస్తా'' అని చెప్పారు.



# 'గుడ్ వైఫ్'.. ఆ సిరీస్‌కు జిరాక్స్ కాపీ కాదు: ప్రియమణి

అమెరికన్ లీగల్ డ్రామా 'ది గుడ్ వైఫ్' సిరీస్‌కు తాను నటించిన 'గుడ్‌వైఫ్' జిరాక్స్ కాపీ కాదని, తమిళనాడు సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టేలా కథనంలో పలు మార్పులు జరిగాయని నటి ప్రియమణి అన్నారు. ఆమె కీలక పాత్రలో నటి, దర్శకురాలు రేవతి రూపొందించిన వెబ్‌సిరీస్ ఇది. జులై 4వ తేదీ నుంచి జియో హాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా సిరీస్‌తో పాటు, తన వ్యక్తిగత జీవితం గురించి ప్రియమణి పంచుకున్నారు. భర్త సెక్స్ కుంభకోణంలో అరెస్టైన తర్వాత, ఆ భార్య ఎలా కుటుంబాన్ని ముందుకు నడిపించింది.. అనేదే ఈ వెబ్‌సిరీస్ అని, సింగిల్ మదర్ పోరాటానికి ప్రతిరూపమిదని ప్రియమణి వివరించారు. అలాగే తన దృష్టిలో గుడ్‌వైఫ్ అంటే ఎవరో ఆమె విశ్లేషించారు.

''ఈ సమాజంలో మహిళ.. భార్య, తల్లి, గృహిణిగా ఇలా భిన్న పాత్రలు పోషిస్తోంది. ఈ బాధ్యతలన్నింటినీ సమర్థంగా నిర్వర్తించగలగడమే నా దృష్టిలో 'గుడ్ వైఫ్'నకు నిర్వచనం'' అని ఆమె అన్నారు. అలాగే నటిగా తన కెరీర్ కోసం ఆమె తల్లి చేసిన త్యాగాల గురించి కూడా ప్రియమణి గుర్తు చేసుకున్నారు. 'తల్లులందరికీ వందనం. తమ పిల్లల భవిష్యత్తు కోసం వారు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటారు. మా అమ్మ నేను నటిగా నిలదొక్కుకోవడం కోసం చాలా త్యాగాలు చేసింది. తన బ్యాంక్ మేనేజర్ ఉద్యోగానికీ స్వచ్ఛంద పదవీ విరమణ ఇచ్చింది. నేను చిత్రపరిశ్రమలో ఒంటరిని కాదని చెప్పడం కోసమే.. తను అప్పట్లోనే ఇంత పెద్ద నిర్ణయం తీసుకుంది. కాబట్టి తను కూడా గుడ్ వైఫ్' అని ప్రియమణి అన్నారు. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ, మరాఠీ, బెంగాలీ భాషల్లో 'గుడ్ వైఫ్' స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సిరీస్‌పై ఆసక్తిని పెంచుతున్నాయి. ఫ్యామిలీ డ్రామా, లీగల్ ప్రొసీడింగ్స్ కలగలసి సిరీస్‌ను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ప్రియమణి ఓటీటీకి కొత్తేమీ కాదు. ఆమె గతంలో హిందీలో 'ఫ్యామిలీ మ్యాన్' సిరీస్‌లో నటించారు. అలాగే తెలుగులో 'భామా కలాపం' అనే ఓటీటీ ఫిల్మ్‌లోనూ భాగమయ్యారు.



# ఆ రూ.15 వేల కోట్ల ఎనిమీ ప్రాపర్టీ.. హైకోర్టులో సైఫ్‌కు చుక్కెదురు

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఆయన కుటుంబానికి చెందిన రూ.15,000 కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది.

భోపాల్‌లో సైఫ్ కుటుంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీ ఖాన్(సైఫ్ తాత)ను వివాహమాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటుంబానికి దక్కాయి. అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబసభ్యులు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు





## సినిమాల్లోకి మిస్టర్ ఐపీఎల్..

టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనా సినిమాల్లో ఎంట్రీ ఇస్తున్నాడు. క్రికెట్ నేపథ్యంలో రానున్న తమిళ చిత్రంతో అరంగేట్రం చేయనున్నాడు. దీనికి లోగాన్ దర్శకత్వం వహిస్తుండగా.. డ్రీమ్ నైట్ స్టోరీస్ నిర్మాణసంస్థ కింద శ్రవణకుమార్ నిర్మిస్తున్నారు. చెన్నైలో జరిగిన కార్యక్రమంలో రైనా ఎంట్రీ గురించి డీకేఎస్ అధికారికంగా ప్రకటించింది.క్రికెట్ అభిమానులు మిస్టర్ ఐపీఎల్, చిన్నతలాగా పిల్చుకునే రైనా.. చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే. దాంతో అతడికి తమిళనాడుతో ప్రత్యేక అనుబంధం ఉంది. నిన్న రాత్రి జరిగిన కార్యక్రమంలో క్రికెటర్ శివమ్ దూబె.. నిర్మాణసంస్థ, లోగోను ఆవిష్కరించారు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్నరైనా.. ఈ ఈవెంట్‌లో వర్చువల్‌గా పాల్గొన్నాడు.

ఇప్పటికే పలువురు క్రికెటర్లు సినిమా రంగంలో తమ ప్రతిభ చాటుకున్న సంగతి తెలిసిందే. 2022లో విక్రమ్ హీరోగా వచ్చిన చిత్రం కోబ్రాలో ఇర్ఫాన్ పఠాన్.. ఇంటర్ పోల్ అధికారి పాత్రలో కనిపించాడు. ఫ్రెండ్‌షిప్ చిత్రంలో కన్నడ నటుడు అర్జున్‌తో కలిసి హర్భజన్ సింగ్ అలరించిన సంగతి తెలిసిందే. స్టార్ క్రికెటర్ శిఖర్ ధావన్ ఇప్పటికే బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రముఖ కథానాయికలు సోనాక్షి సిన్హా, హ్యూమా ఖురేషీ ప్రధాన పాత్రల్లో నటించిన 'డబుల్ ఎక్స్ఎల్ లో ధావన్ అతిథి పాత్రలో దర్శనమిచ్చాడు. శ్రీశాంత్ కూడా సినిమాల్లో కనిపించాడు. టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ధోనీ తన నిర్మాణ సంస్థ కింద 'లెట్స్ గెట్ మ్యారీడ్' మూవీని రూపొందించిన సంగతి తెలిసిందే.




## కొండంత లక్ష్యం.. ఇంగ్లాండ్ 72/3..

# నాలుగో రోజు ముగిసిన ఆట

**ఎడ్జ్‌బాస్టన్:** ఇంగ్లాండ్‌తో అయిదు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఓడి 10తో వెనకబడ్డ భారత్.. 11తో సమం చేసే చక్కటి అవకాశాన్ని సృష్టించుకుంది. రెండో టెస్టు ఆరంభం నుంచి ఆల్‌రౌండ్ ప్రదర్శన చేస్తున్న టీమ్ఇండియా.. ఎడ్జ్‌బాస్టన్‌లో తొలిసారి గెలుపురుచి చూసేందుకు రంగం సిద్ధం చేసుకుంది. బ్యాటర్లు మరోసారి చెలరేగడంతో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో టీమ్ఇండియా పట్టు బిగించింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో 64/1తో నాలుగో రోజు ఆటను ఆరంభించిన భారత్ 427/6 వద్ద డిక్లేర్ చేసింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) చేసిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (161; 162 బంతుల్లో 13 ఫోర్లు, 8 సిక్స్‌లు) రెండో ఇన్నింగ్స్‌లోనూ చెలరేగాడు. ఈ క్రమంలో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 180 కలుపుకొని 608 పరుగుల భారీ టార్గెట్‌ని ఇంగ్లాండ్ ముందు ఉంచింది. ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 72/3 స్కోరుతో నిలిచింది. హ్యారీ బ్రూక్ (15*), ఓలీ పోప్ (24*) క్రీజులో ఉన్నారు. ఇంగ్లాండ్ ఇంకా 536 పరుగుల వెనుకంజలో ఉంది. జాక్ క్రాలీ (0)ని సిరాజ్ వెనక్కి పంపగా.. బెన్ డకెట్ (25), జో రూట్ (6) ఆకాశ్ దీప్ పెవిలియన్‌కు చేర్చాడు. మన బౌలర్లు ఇదే ఊపు కొనసాగిస్తే మ్యాచ్ రెండు సెషన్లలోనే ముగిసినా ఆశ్చర్యపోనక్కర్లేదు.రెండో ఇన్నింగ్స్‌లో గిల్ భారీ శతకానికి తోడు రిషభ్ పంత్ (65; 58 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లు), రవీంద్ర జడేజా (69*; 118 బంతుల్లో), కేఎల్ రాహుల్ (55; 84 బంతుల్లో 10 ఫోర్లు) అర్ధ శతకాలు బాదారు. గిల్, పంత్ నాలుగో వికెట్‌కు 110 పరుగులు (103 బంతుల్లో) జోడించారు. గిల్, జడేజా ఐదో వికెట్‌కు 175 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 129 బంతుల్లో సెంచరీ చేసిన గిల్.. తర్వాత గేర్లు మార్చి ఆడాడు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో వరుసగా 6, 4, 4 బాదిన అతను.. రూట్ బౌలింగ్‌లో మూడు సిక్సర్లు రాబట్టాడు. 156 బంతుల్లోనే 150 రన్స్ మార్క్ అందుకున్న గిల్.. మరో డబుల్ సెంచరీ చేసేలా కనిపించాడు. కానీ, షోయబ్ బషీర్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. నితీశ్ రెడ్డి (1) విఫలమయ్యాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 2, షోయబ్ బషీర్ 2, బ్రైడన్ కార్స్, రూట్ చెరో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 587 పరుగులు చేయగా.. ఇంగ్లాండ్ 407 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే

**మళ్లీ దంచేసిన భారత బ్యాటర్లు..**

**ఇంగ్లాండ్ లక్ష్యం 608**

**ఎడ్జ్‌బాస్టన్**: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ భారత బ్యాటర్లు అదరగొట్టారు. దీంతో ప్రత్యర్థికి టీమ్ఇండియా భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. రెండో ఇన్నింగ్స్‌లో 64/1తో నాలుగో రోజు ఆటను ఆరంభించిన భారత్ 427/6 వద్ద డిక్లేర్ చేసింది. ఈ క్రమంలో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 180 కలుపుకొని 608 పరుగుల భారీ టార్గెట్‌ని ఇంగ్లాండ్ ముందు ఉంచింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (161; 162 బంతుల్లో 13 ఫోర్లు, 8 సిక్స్‌లు) మరోసారి చెలరేగి ఆడాడు. గిల్ తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) చేసిన సంగతి తెలిసిందే. రిషభ్ పంత్ (65; 58 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు అలరించాడు. రవీంద్ర జడేజా (69*; 118 బంతుల్లో), కేఎల్ రాహుల్ (55; 84 బంతుల్లో 10 ఫోర్లు) కూడా అర్ధ శతకాలు బాదారు. వాషింగ్టన్ సుందర్ (12*) పరుగులు చేశాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 2, షోయబ్ బషీర్ 2, బ్రైడన్ కార్స్, రూట్ చెరో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 587 పరుగులు చేయగా.. ఇంగ్లాండ్ 407 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.



## క్రిమినల్స్‌ను పెట్టి చంపాలనుకున్నాడు.. షమీపై మాజీ భార్య సంచలన ఆరోపణలు

టీమ్ఇండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీపై అతడి మాజీ భార్య హసీన్ జహాన్ సంచలన ఆరోపణలు చేశారు. అతడికి వ్యక్తిత్వం లేదని, క్రూరమైన మనస్తత్వంతో తనను ఎంతగానో వేధించాడని ఆమె ఆరోపించారు. వీరి విడాకుల కేసుకు సంబంధించి ఇటీవల కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో షమీ ని విమర్శిస్తూ హసీన్ జహాఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ చేశారు.''గత ఏడేళ్లుగా మన మధ్య న్యాయపోరాటం జరుగుతోంది. నీ క్యారెక్టర్ లేనితనం, దురాశ, క్రూరమైన మనస్తత్వంతో సొంత కుటుంబాన్నే చేజేతులా నాశనం చేశావ్. మమ్మల్ని చంపడానికి, మా పరువు తీసి వేధించడానికి, నన్ను ఓడించడానికి నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌కు డబ్బు ఇచ్చి ఉంటావ్. దానివల్ల నువ్వు ఏమైనా సాధించావా? క్రిమినల్స్, వేశ్యలకు నువ్వు ఇచ్చిన డబ్బును.. మన కుమార్తె చదువు కోసం వెచ్చించి ఉంటే, మన భవిష్యత్తు కోసం ఉపయోగించి ఉంటే ఇప్పుడు మన జీవితం ఎంతో బాగుండేది. మనమంతా ఎంతో మర్యాదగా జీవించేవాళ్లం'' అని హసీన్ జహాన్ రాసుకొచ్చారు.''నాకు ఆ భగవంతుడు ఎంత ధైర్యాన్ని, సహనాన్ని ఇచ్చాడో చూడు. నిజం కోసం నేను ఏళ్లతరబడి పోరాడుతూనే ఉన్నాను... ఉంటాను కూడా. అందుకే, నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌తో చేతులు కలిపినా నన్ను ఏమీ చేయలేకపోతున్నావ్. ఈ పురుషాధిక్య సమాజంలో నాపై నిందలేసి నువ్వు మద్దతు కూడగట్టుకోగలవేమో..! కానీ, ఏదో ఒకరోజు నీకు కూడా కష్టకాలం మొదలవుతుంది. అప్పుడు నీకు అండగా నిలిచినవాళ్లే నిన్ను తరిమేస్తారు. చట్టంపై నాకు నమ్మకం ఉంది'' అని షమీని ఆమె దుయ్యబట్టారు.2014లో హసీన్‌తో షమీకి వివాహమైంది. వీరికి కుమార్తె జన్మించింది. అయితే, ఆ తర్వాత వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు. 2018లో హసీన్ అతడిపై గృహహింస కేసు పెట్టింది. దీనిపై కొన్నేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇటీవల హసీన్, ఆమె కుమార్తె సంరక్షణ కోసం రూ.4 లక్షలను భరణం కింద చెల్లించాలని షమీని కలకత్తా హైకోర్టు ఆదేశించింది.

## సునామీ శతకంతో విరుచుకుపడ్డ వైభవ్ సూర్యవంశీ..

### ఇంగ్లండ్‌ను చిత్తు చేసిన భారత్

భారత యువ క్రికెట్ జట్టు అద్భుత విజయం సాధించింది. నాలుగో యూత్ వన్డేలో ఇంగ్లండ్ అండర్19 జట్టును చిత్తు చేసింది. ఏకంగా 55 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టును ఓడించి.. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను 31తో కైవసం చేసుకుంది.వోర్సెస్టర్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ అండర్19 జట్టు.. తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ ఆయుశ్ మాత్రే విఫలం కాగా.. మరో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ , వన్‌డౌన్ బ్యాటర్ విహాన్ మల్హోత్రా దుమ్ములేపారు. వైభవ్ సునామీ శతక ఇన్నింగ్స్‌వైభవ్ కేవలం 52 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. మొత్తంగా 78 బంతులు ఎదుర్కొని 13 ఫోర్లు, 10 సిక్సర్ల సాయంతో 143 పరుగులు సాధించాడు. అయితే, బెన్ మేయ్స్ బౌలింగ్‌లో జోసెఫ్ మూర్స్‌కు క్యాచ్ ఇవ్వడంతో వైభవ్ సునామీ శతక ఇన్నింగ్స్‌కు తెరపడింది.ఇక విహాన్ 121 బంతుల్లో 15 ఫోర్లు, మూడు సిక్స్‌ల సాయంతో 129 పరుగులు సాధించాడు. మిగతా వారిలో కెప్టెన్ అభిజ్ఞాన్ ముకుంద్.. 23 పరుగులతో ఫర్వాలేదనిపించగా.. రాహుల్ కుమార్, హర్‌వన్ష్ పంగాలియా డకౌట్ అయ్యారు. కనిష్క్ చౌహాన్ (2), ఆర్ఎస్ అంబరీష్ (9), దీపేశ్ దేవేంద్రన్ (3) విఫలం కాగా.. యుధాజిత్ గుహ 15, నమన్ పుష్పక్ 2 పరుగులతో అజేయంగా నిలిచారు.ఫలితంగా భారత్ నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 363 పరుగులు చేసింది.

**రాకీ ఫ్లింటాఫ్ అద్భుత సెంచరీ వృథా**

ఇంగ్లండ్ బౌలర్లలో జాక్ హోమ్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. సెబాస్టియన్ మోర్గాన్ మూడు వికెట్లు తీశాడు. బెన్ మేయ్స్, జేమ్స్ మింటో చెరో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.ఇక భారత్ విధించిన 364 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ 308 పరుగులకే ఆలౌట్ అయింది. ఓపెనర్లు బెన్ డాకిన్స్ (67), జోసెఫ్ మూర్స్ (52) అర్ధ శతకాలు బాదగా.. రాకీ ఫ్లింటాఫ్ అద్భుత సెంచరీ (91 బంతుల్లో 107) వృథాగా పోయింది. భారత బౌలర్లలో నమన్ పుష్పక్ మూడు వికెట్లు, ఆర్ అంబరీష్ రెండు వికెట్లు కూల్చి ప్రత్యర్థిని దెబ్బకొట్టగా.. దీపేశ్ దేవేంద్రన్, కనిష్క్ చౌహాన్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఇరుజట్ల మధ్య నామమాత్రపు ఐదో యూత్ వన్డే సోమవారం వోర్సెస్టర్‌లోనే జరగనుంది.ఇక ఐదు యూత్ వన్డేలు, రెండు యూత్ టెస్టులు ఆడేందుకు ఇంగ్లండ్ వెళ్లింది భారత జట్టు. మొదటి, మూడు, నాలుగో యూత్ వన్డేల్లో గెలిచిన 31తో సిరీస్ కైవసం చేసుకుంది.






# స్వర్ణం గెలిచిన నీరజ్ చోప్రా

**భారత జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా మరోసారి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. భారత్‌లో తొలిసారి జరుగుతున్న అంతర్జాతీయ జావెలిన్ ఈవెంట్‌లో స్వర్ణ పతకంతో మెరిశాడు. బెంగళూరు వేదికగా తన పేరిట జరుగుతున్న 'నీరజ్ చోప్రా క్లాసిక్' టైటిల్‌ను ఈ గోల్డెన్ బాయ్ సొంతం చేసుకున్నాడు.**

ఈ క్రమంలో తన పేరిట జరుగుతున్న అంతర్జాతీయ పోటీలో తానే పసిడి పతకం గెలిచిన తొలి అథ్లెట్ నీరజ్ చోప్రా చరిత్ర సృష్టించాడు. అత్యుత్తమంగా ఈటెను 86.18 మీటర్ల దూరం విసిరి నీరజ్ గోల్డ్ మెడల్ గెలుచుకున్నాడు. బెంగళూరులోని శనివారం నాటి ఈవెంట్‌కు శ్రీ కంఠీవరవ స్టేడియం వేదికైంది.

ఇక కెన్యాకు చెందిన జూలియస్ యెగో 84.51 దూరం బల్లాన్ని విసిరి నీరజ్ తర్వాతి స్థానంలో నిలిచి రజత పతకం అందుకున్నాడు. శ్రీలంకకు చెందిన అండర్16 మాజీ ఫాస్ట్ బౌలర్ రమేశ్ పతిరగె 84.34 మీటర్ల దూరం ఈటెను విసిరి కాంస్య పతకం గెలుచుకోగా.. భారత్‌కే చెందిన సచిన్ యాదవ్ తృటిలో కాంస్యాన్ని కోల్పోయాడు. అతడు అత్యుత్తమంగా బల్లాన్ని 82.33 మీటర్ల దూరం విసిరాడు.

**హ్యాట్రిక్ కొట్టిన నీరజ్ చోప్రా**

కాగా టోక్యో ఒలింపిక్స్2020లో పసిడి పతకం గెలిచిన నీరజ్ చోప్రా.. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజతం సొంతం చేసుకున్నాడు. అంతేకాదు..27 ఏళ్ల ఈ హర్యానా అథ్లెట్ ఖాతాలో ప్రపంచ చాంపియన్‌షిప్ స్వర్ణాలు, డైమండ్ లీగ్ టైటిల్స్.. అదే విధంగా ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో గెలిచిన పతకాలు ఉన్నాయి.

ఇక ఇటీవల పారిస్ డైమండ్ లీగ్, ఓస్ట్రావా గోల్డెన్ స్పైక్ టోర్నీల్లో టైటిల్స్ కైవసం చేసుకున్న నీరజ్ చోప్రా.. తాజాగా నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్ గెలిచి హ్యాట్రిక్ కొట్టాడు. ఈ ఈవెంట్లో నీరజ్ చోప్రా (భారత్)తో పాటు.. సిప్రియన్ మిర్జిగ్లాడ్ (పోలాండ్), లూయిజ్ మౌరిసియో డా సిల్వా (బ్రెజిల్), థామస్ రోలెర్ (జర్మనీ), కర్టిన్స్ థామ్సన్ (అమెరికా), మార్టిన్న్ కొనెస్నీ (చెక్ రిపబ్లిక్), జూలియస్ యెగో (కెన్యా), రమేశ్ పతిరగే (శ్రీలంక), సచిన్ యాదవ్ (భారత్), రోహిత్ యాదవ్ (భారత్), సాహిల్ సిల్వాల్ (భారత్), యశ్ వీర్ సింగ్ (భారత్) బరిలో దిగారు.